విషయము నెం. 706 : 17

:- నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం పరిధిలో గల అభివృద్ధి క్రమబద్ధీకరణ అనుమతి మంజూరు విషయములో గ్రామ పంచాయితీల జమ ఖర్చులకు సంబంధించి నియమావళి గురించి.

---

ఎజెండా నోటు :

ప్రభుత్వం వారు తమ జి.ఓ.యమ్.యస్.నెం.451, తే/26-08-1988దిన పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ఆంధ్ర ప్రదేశ్ గ్రామ పంచాయితీ సెక్షన్ 231 మరియు సెక్షన్ 36 (1) (అభివృద్ధి) నందు గల అభివృద్ధి క్రమబద్ధీకరణమునకు సంబంధించి అధికారములను రద్దుచేసి సదరు అధికారములను నగరాభివృద్ధి సంస్థలకు బదలాయించినట్లుగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ రాజపత్రములో ప్రచురించింది.

ఆంధ్ర ప్రదేశ్ గ్రామ పంచాయితీల చట్టం సెక్షన్ 217 (1) మరియు సెక్షన్ 124, 125 మరియు 131 (2) ఆంధ్ర ప్రదేశ్ గ్రామ పంచాయితీల చట్టము అభివృద్ధి క్రమబద్ధీకరణమునకు లైసెన్సులు నిర్మాణము కట్టుటకు లేక నిర్మాణమును తిరిగి నిర్మించుటకు లేదా ఏదైనా మార్పు చేయుటకు సంబంధించి లైసెన్సు వసూళ్లను యీ క్రింది విధముగా నిర్ణయించిరి.

| వరుస నెం. | సాధించబడిన పరిశ్రమ. | గరిష్ట ఫీజు రూ. పైసలు. |
|---|---|---|
| 1. | 2. | 3. |
| 1. | శక్తితో నిమిత్తము లేకుండా స్వయము ఉపాధి క్రింద పరిశ్రమ సాధించుటకు. | 0-50 |
| 2. | కిలో వాట్సు పవరుతో నిమిత్తములేకుండా ట్రాన్సుఫార్మర్లు సినిథియేటరు మొదలగు పరిశ్రమలు నెలకొల్పుటకు. | 2-00 |
| 3. | హార్సు పవరుకు మించకుండా యంత్ర ఇన్స్టలేషన్లు నెలకొల్పుటకు. | 2-00 |
| 4. | 5 హార్సు పవరుకు మించకుండా యంత్ర ఇన్స్టలేషన్ సాధించుటకు. | 7-00 |
| 5. | యంత్ర ఇన్స్టలేషనుకు 5 హార్సు పవరు శక్తికి మించకుండా. | 20-00 |
| 6. | యంత్ర పరిశ్రమలు 10 హార్సు పవరు శక్తికి దాటకుండాను 25 గుర్రపు శక్తికి మించకుండాను. | 145-00 |
| 7. | యంత్ర పరిశ్రమలు నెలకొల్పుటకు 25 గుర్రపు శక్తికి తక్కువ కాకుండాను 50 గుర్రపు శక్తికి మించకుండాను. | 90-00 |
| 8. | ఇతర ఇన్స్టలేషన్ 25 గుర్రపు శక్తిపైన 50 హార్సు శక్తికి దాటకుండాను. | 125-00 |
| 9. | యంత్ర ఇన్స్టలేషన్ 100గుర్రపు శక్తికి పైబడి. | 145-00 |

సబ్ సెక్షన్ (2) ఆఫ్ సెక్షన్ 13 క్రింద నిర్మాణము లేక తిరిగి నిర్మించుకొనుటకు లేక అదనపు మార్పులు చేయుటకు యివ్వు అనుమతి క్రింద లైసెన్సు ఫీజు యిలా క్రింది విధముగా నిర్ణయించబడినది.

| | |
|---|---|
| 1. లేఅవుట్ లేక అందు భాగము అనుమతించుటకు. | రూ. 2/- 100 చ.అ.లు లేక 10 చ.మీ. |
| 2. సెల్లారు, క్రింది అంతస్థు లేక పై అంతస్థు నిర్మించుటకు. | |
| ఎ) టెర్రాసు నిర్మాణము లేక దాని యొక్క భాగములకు. | రూ. 4/- 100 చ.అ. లేక 10 చ.మీ.లకు |
| బి) పెంకులు, రేకుసెట్లు పై కప్పులు లేక వాని భాగములకు. | రూ. 3/- 100 చ.అ. లేక 10 చ.మీ. |
| సి) గుడిసెలు, లేక తాటి యాకు నిర్మాణములకు లేక వాటి భాగములకు. | చిన్న గుడిసెలకు తాటియాకుల నిర్మాణములకు లేక సిమెంటు రేకుల నిర్మాణములకు ఏ విధమైన ఫీజు లేదు. నిర్మాణము యొక్క విస్తీర్ణం 1 సెంటుకు మించిన యెడల రూ. 1/-లు 100 చ.అ. లేక 10 చ.మీ. |
| 3. మంజూరు చేసిన కాలములోగా అనుమతి పునరుద్ధరించుటకు | పై అంశములో నిర్దేశించిన రుసుములో 1 [illegible] శాతం. |
| 4. కొత్తగా తలుపు లేక కిటికీ ఏర్పాటు చేయుటకు | ఒకొక్క దానికి రూ. 2/-లు |
| 5. మేడ మెట్లు కట్టుటకు. | ఒకొక్క దానికి రూ. 10/-లు |
| 6. బావి తాయులు. | ఒకొక్క దానికి రూ. 10/- |
| 7. విభాగపు గోడ నిర్మించుటకు లేక అందలి కొంత భాగము. | ప్రతి ఆర్.ఎఫ్.టుకి [illegible] రూ. 2/-. |
| 8. ప్రహరీ గోడ నిర్మించుటకు | |
| ఎ) రోడ్డు ప్రక్కను నిర్మించు హద్దు గోడ లేక అందలి భాగము. | ప్రతి ఆర్.ఎఫ్.టు కి 0-05పై. |
| బి) యితర హద్దు గోడలు లేక అందలి భాగము. | ప్రతి ఆర్.ఎఫ్.టు కి 0-03పై. |
| 9. స్నానము మరియు డబ్బాయి సి సెటు సిస్టరన్ - కట్టుట. | ప్రతిదానికి రూ. 5/- |

14

| | | |
|---|---|---|
| 10. | ప్రాంగణ స్థలము ఆక్రమించి వరండాలను కొలనులను పండమావులను అరుగులను నిర్మించుటకు | ప్రతి 100చ.అ. లేక ప్రతి చ.మీ.రూ.3/-. |
| 11. | పొగ గొట్టాలు, పొయ్యిలు, నల్లాలు లేక అందులో కొంత భాగము నిర్మించుట. | ఒక్కొక్క దానికి రూ.5/- |
| 12. | పై కప్పును తాటియాకుల నుండి పెంకులకు మరియు పెంకుల నుండి డాబాగా మార్పు చేయుటకు | పైన పేర్కొనబడిన రెండవ అంశములో రేటులో 50 శాతం రుసుము. |

విశాఖ నగరపాలక సంస్థ మాదిరిగా లైసెన్సు మంజూరై అభ్యర్థి ఉపయోగించక పోయినట్లైన అట్టి లైసెన్సు ఫీజులను తిరిగి యివ్వబడవు. లైసెన్సులు మంజూరు అయి ఉపయోగించని అభ్యర్థి లేక తిరస్కరించిన లైసెన్సు విషయములో లైసెన్సు ఫీజు చెల్లించిన రుసుములో 50 శాతం కట్టడము ప్రారంభించి నను షరతులకు లోబడి తిరిగి యివ్వబడును. మిగిలిన 50 శాతం లేబరు భాగముల క్రింద తనిఖీ ఖర్చుల క్రింద నగరాభివృద్ధి సంస్థకు జమ చేయబడును

పైన నిర్ణయించిన రేట్లను ప్రభుత్వము వారు చేయు మార్పులకు లోబడి యుండును.

పైన రద్దు చేయబడిన గ్రామ పంచాయితీల అధికారములను మరియు నగరాభివృద్ధి సంస్థకు బదిలీ చేయబడిన అధికారములను ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీల చట్టం ప్రకారం నగరాభివృద్ధి సంస్థలకు అభివృద్ధి క్రమ బద్ధీకరణ పనులకు పైనుదహరించిన లైసెన్సు ఫీజు వసూలు చేయుటకు ఉడా బోర్డు ముందు ఉంచడమైనది.

706 Adopted.

28/4/89